COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 28, 2016.

## హర్తాళ్‌ను విఫలం చేసేందుకే అక్రమ అరెస్టులు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా 500,1000 నోట్లను రద్దు చేసి సామాన్య ప్రజలను అష్ట కష్టాలు పాల్జేసిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విజయవాడ నగరంలో జరుగుతున్న హర్తాళ్‌ను పోలీసులు అరెస్టులతో అడ్డుకోవడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. హర్తాళ్‌కు సహకరించిన ప్రజలకు, వ్యాపారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేవరకు 500, 1000 నోట్లను చలామణిలో ఉంచాలని కోరుతూ లెనిన్ సెంటర్ వద్ద ప్రదర్శన నిర్వహిస్తున్న వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సి.పి.ఎం. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావులతోపాటు 30మంది కార్యకర్తలను అరెస్టు చేసి ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా వామపక్ష నేతలతో పాటు 80 మంది కార్యకర్తలను దౌర్జన్యంగా అరెస్టు చేసి తోట్లవల్లూరు, ఇబ్రహీంపట్టణం, సత్యనారాయణపురం, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం అమానుషయం. ప్రభుత్వం ప్రజాతంత్ర ఉద్యమాలపై నిర్బంధకాండను విడనాడాలి.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి